# గుండె గుండెకు ముడి

పల్లె సురేష్‌బాబు

నులి వెచ్చని అమ్మ ఒడిలో ఆడుకుంటూ కమ్మని గోరుముద్దలు తినడం, పసితనంలో ఏ బోసినవ్వుల పాపడికయినా, ఆ దేవుడిచ్చిన గొప్పవరమని బళ్ళో మాపంతులు గారు ఎప్పుడూ అంటుంటారు. అమ్మ ప్రేమను పొందాలనే ఆ దేవుడు అన్ని అవతారాలు ఎత్తాడేమో అని కూడా అంటారాయన. నిజమే కావొచ్చు, అమ్మ చేతి గోరుముద్దల్లోని కమ్మదనం అటువంటిది మరి!

ఆ దేవుడు కనిపించి 'నీకేం వరం కావాలో కోరుకో నాయనా!' అంటే



'నన్నోమారు బుజ్జి పాపాయిని చేసి అమ్మ ఒడిలో పడేయవయ్యా స్వామీ!' అని వేడుకోవాలనుకుంటున్నాను.

ప్చ్... కాని దేవుడు యిదివరకటిలాగ అంత తేలికగా కనిపించడంలేదు కదా! ఒకవేళ కనిపించినా, నా కోరిక తీరుస్తాడన్న నమ్మకం ఏముంది?!... అయినా అవన్నీ ఆ దేవుడు కనిపించినపుడు కదా! అప్పుడు ఆలోచిస్తే బాగుంటుందేమో!

★★★

ఆకాశం, చీకటిని చాపలా పరిచింది. చుక్కలు అక్కడొక్కటి, యిక్కడొకటి మిణుకుమిణుకుమంటున్నాయి. నల్లని మబ్బులు కమ్ముకుని వస్తుంటే చల్లని పిల్లగాలులు రివ్వున వీస్తున్నాయి.

''వర్షం వచ్చేలావుంది!'' అనుకుంటూ మంచం ఎక్కి నెమ్మదిగా దుప్పట్లో దూరాను. గట్టిగా కళ్ళు మూసుకుని నిద్రలోకి జారుకునే ప్రయత్నం చేసాను. ఊహూ... దేవుడి దగ్గరే నా ఆలోచనలన్నీ ఆగిపోతున్నాయి. 'ఆయన ఎప్పుడు కనిపిస్తాడో ఏమో!!' అన్న బెంగ చెదపురుగులా నా మెదడును తొలిచేస్తుంటే నిద్ర నాకు పూర్తిగా దూరమైంది.

★★★

చిమ్మని చీకట్లు ......
చిక్కటి కారడవి....
హోరున వర్షం....

మధ్యలో నేను... భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీస్తున్నాను. ఎక్కడిదో ఏమో'పులి' నన్ను వేటాడుతోంది. భయంకరంగా గాండ్రిస్తూ, నన్ను ఒడిసిపట్టి, రక్తం పీల్చాలని విశ్వ ప్రయత్నం చేస్తోంది. ఎంత బలంగా ఉరికినా – పులికి, నాకు మధ్య దూరం కొద్దికొద్దిగా తగ్గుతోంది. నా కాళ్ళు నాకు సహకరించడం లేదు. ఒళ్ళంతా చెమటతో తడిసి ముద్దయ్యిందన్న విషయం వర్షపు నీటిలో తెలియడంలేదు. చెట్ల కొమ్మలు, ముళ్ళ కంపలు గీరుకుని, ఒళ్ళంతా రక్తం కారుతోంది. కట్టలు తెంచుకున్న దుఃఖాన్ని గొంతులోనే దిగమింగుకుని, ముందుకు రయ్యిమని దూసుకుపోతున్నాను. చీకట్లో రాయిని చూసుకోలేదు.

' ఫట్ .... ! '

కాలి బొటన వేలుకా రాయి కొట్టుకుని దబ్బున కిందపడ్డాను. రక్తం బొటాబొటా కారింది. యింతలో అకస్మాత్తుగా పులి నామీదకు దూకింది.

''అమ్మా !''అని అరిచాను భయంతో. ఒంట్లోని శక్తినంతా కూడదీసుకుని పక్కకు ఎగిరి దూకాను. అంతే!

పెళ్ళున నా నడుము విరిగినట్లయ్యింది. ''అబ్బా! '' అంటూ కళ్ళు తెరిస్తే చీకటి తప్ప ఏమీ కనిపించలేదు. మంచం మీద నుంచి దబ్బున పడ్డానని మాత్రం అర్థమయ్యాక కొంచెం సిగ్గనిపించింది. యిదంతా కలే... అయినా పులి ఎక్కడైనా పులే కదా! చచ్చి బతికాననిపించింది.

కాని 'అమ్మా' అని కలలో అరిచానో, నిజంగానే అరిచానో ఏమాత్రం అర్థం కాలేదు. అయితే అమ్మ లేచిన అలికిడి వినిపించక పోవడంతో 'రక్షించావ్ దేవుడా!' అనుకుని గబుక్కున మంచం ఎక్కి దుప్పట్లో దూరాను.

ఇక ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. ఏదో కలత నిద్ర... కాసేపు పట్టినట్లే ఉంటుంది, అంతలోనే మెలకువ రావడం ... , 'యిక లాభం లేదు, అమ్మ దగ్గరకు వెళ్ళి పడుకుంటే గాని నిద్ర పట్టదు' అనుకుంటూ అవతలిగదిలోకి అడుగులు వేసాను.

యింతకు ముందొకసారి యిలాగే పీడకలొకటి వచ్చి భయంతో పక్క తడిపేసాను, అలాగే పరుగెత్తుకుని వెళ్ళి అమ్మ పక్కలో దూరాను. అంతే! యిక ఒకటే తిట్లు, ' ఒట్టి పిరికి వెధవలా తయారయ్యావు, ఈ పాడు అలవాటు ఎప్పుడు మానుతావో ఏమో??' అని గొణుక్కుంటూ అమ్మ పక్క బట్టలు మార్చడం నేనిప్పటికీ మరిచిపోలేను.

అప్పుడయితే ఏదో చిన్న పిల్లాడిని, ఏడు చదువుతున్నాననుకుంటా! యిప్పుడు పదో తరగతి చదువుతున్నాను. కాబట్టి కొంచెం పెద్దవాడి కిందే లెక్క! 'మరి ఈలెక్కన యిప్పుడు వెళ్ళి అమ్మ పక్కలో పడుకున్నా తిట్లు తినడం ఖాయం' అనిపించింది. అమ్మ దగ్గరకు వెళ్ళే ధైర్యం లేక అట్లాగే వచ్చి మంచంలో కూలబడిపోయాను.

**ఏమీ తోచక వెళ్ళి కిటికీ పక్కన నిలుచున్నాను. సన్నని గాలి తెరలు ముఖాన్ని మంచు ఉప్పెనలా ముంచెత్తాయి. ఆకాశం అప్పుడప్పుడు ఉరుముతోంది, ఉన్నట్టుండి మెరుస్తోంది. వర్షపు జల్లులు ముఖం మీద చిలకరించినట్టుగా పడుతుంటే ఏదో తెలియని అనుభూతి .... అమ్మ నా పక్కనే ఉన్నట్లు ... తన అరచేతులతో మెత్తగా నా బుగ్గలు చిదిమినట్టు ... ఎంత సేపట్లా ఉన్నానో తెలియదు...**

బయట వర్షం జోరుగా కురవడం కిటికిలోనుండి కనిపిస్తోంది. నిద్ర వస్తున్న జాడ ఏదీ కనిపించడంలేదు. ఏమీ తోచక వెళ్ళి కిటికీ పక్కన నిలుచున్నాను. సన్నని గాలి తెరలు ముఖాన్ని మంచు ఉప్పెనలా ముంచెత్తాయి. ఆకాశం అప్పుడప్పుడు ఉరుముతోంది, ఉన్నట్టుండి మెరుస్తోంది. వర్షపు జల్లులు ముఖం మీద చిలకరించినట్టుగా పడుతుంటే ఏదో తెలియని అనుభూతి .... అమ్మ నా పక్కనే ఉన్నట్లు ... తన అరచేతులతో మెత్తగా నా బుగ్గలు చిదిమినట్టు ... ఎంత సేపట్లా ఉన్నానో తెలియదు, ఎప్పుడు మంచం ఎక్కి పడుకున్నానో తెలియదు. తెల్లారి చూస్తే మంచం మీద ఉన్నాను.

★★★

''యింత మొద్దు నిద్దరయితే ఎలా ?? బారెడు పొద్దెక్కింది చూడు!'' అంటూ విసురుగా నా దుప్పటి లాగేసారెవరో. కోటి సూర్యుల కాంతి నా ముఖం మీద పడినట్లనిపించి, గట్టిగా కళ్ళు మూసుకున్నాను. నెమ్మదిగా కళ్ళు చిట్లించి చూస్తే ఎదురుగా అమ్మ కనిపించింది. కళ్ళు పెద్దవి చేస్తూ '' అమ్మా!'' అన్నాను ఆశ్చర్యంగా.

''ఏమిటీ... యింకా నిద్ర చాల్లేదా??'' అడిగింది విసురుగా.

''అహా... అదేం లేదు !'' అని గబగబా మంచం దిగాను.

పది నిముషాల్లో స్నానం, అదీ యిదీ అయిందనిపించి వస్తుంటే నానిగాడికి, చిట్టికి అమ్మ పెరుగన్నం ముద్దలు తినిపిస్తోంది.

'నాక్కూడా ఓ ముద్ద పెడితే ...' అనుకుంటుంటే '' ఊ ... తొందరగా తయారవ్వు, ఉప్మా చల్లారిపోతుంది మరి ! '' అని పురమాయించింది.

'వాళ్ళకేమో పెరుగన్నం ముద్దలు... నాకేమో వట్టి ఉప్మా ... !' నీరసంగా ఉప్మాముందు కూర్చున్నాను. 'పోనీ , నాకో ముద్దపెట్టమని అడిగితేనో ... ' ఉహూ ... నానిగాడు, చిట్టి అసలు ఒప్పుకోరు. ఆరున్నొక్కరాగం అందుకుంటారు. యిల్లు పీకి పందిరేసినంత పని చేస్తారు. వీళ్ళతో ఎప్పుడూ యిదే పేకులాట. అమ్మ చేతి గోరుముద్దలు తినడానికి బాగా అలవాటు పడ్డాడు. ఈ పిసినిగొట్టు పిల్ల రాక్షసులు. ఈమధ్య నన్ను అసలు దగ్గరకే రానివ్వడంలేదు. వీళ్ళకు తెలియకుండా ఎప్పుడయినా అన్నం తినిపించమని అమ్మని అడిగితే 'యింకా నేను తినిపించడం ఏమిటి? చిన్న పిల్లాడివనుకుంటున్నావా?' అంది.

ఆ మాటలకు మొహం చిన్నబుచ్చుకుంటే 'అలా కాదు బుజ్జీ ! నీ పనులు నువ్వే చేసుకునే వయస్సు వచ్చింది. నిన్ను చూసే కదా నీ తమ్ముడు, చెల్లి కూడా నేర్చుకుంటారు' అని అందంగా విడమరిచి చెపుతుంది.

యిక నేనేం మాట్లాడగలను. అమ్మతో పోటీ పడలేను – పోట్లాటతెచ్చుకోలేనూ!

ఉప్మా తిని , పాలు తాగడం అయ్యాక మూతి తుడుచుకుని, పుస్తకాల సంచీ తగిలించుకుని బడికి బయలు దేరాను.


★★★

సాయంత్రం .....

బడినుండి వచ్చాక బట్టలు మార్చుకుని పుస్తకాలు ముందేసుకున్నాను. బుద్ధిగా చదువుకుంటుంటే చిట్టి పరుగు పరుగున వచ్చి నా ముందు కూర్చుంది. నా చదువు చెడగొట్టడం తప్పితే వేరేపనేముంది! ఏవో గిల్లి కజ్జాలు పెట్టుకోకపోతే పొట్టిదానికి నిద్ర పట్టదేమో! కాసేపు పుస్తకాలు లాక్కుంటుంది, కాసేపు వీపు మీదకు ఎక్కి స్వారీ చేస్తానంటుంది.

' ఏనుగు ఏనుగు నల్లనా .... ఏనుగు కొమ్ములు తెల్లనా' అంటూ పాట అందుకుని నా రెండు చెవుల్ని మెలిపెట్టడం మొదలు పెట్టింది. వద్దంటే వినదు.

'' ఏహే ... వదలవే చిట్టీ !'' అని విదిలిస్తే –



## జపాన్ డయానా

జపాన్ డయానాగా పిల్చుకునే ఈ అమ్మాయి ఒకప్పటి మిస్ జపాన్. పదునైన చూపులు, చక్కటి శరీర సౌష్టవంతో యువకుల మదిలో గుబులు పుట్టించే ఈ సుందరి పేరు నానా ఒకుమురా. 1998లో మిస్ జపాన్‌గా ఎంపికైన ఈ సుందరి దేశంలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఇప్పటికీ ఆమెను జపాన్‌లో డయానాగా పిల్చుకుంటున్నారంటే ఆశ్చర్యమే. సుందరిగా ఎంపికై ఆరేళ్లు దాటినా ప్రకటనల్లో మాత్రం ఆమె ఎప్పుడూ కనిపిస్తూనే వుంటుందట. 24వ ఏట మిస్ జపాన్‌గా ఎంపికైన ఒకుమురా జపనీస్ భాషతో పాటు నార్వేజియన్ భాషను కూడా అనర్గళంగా మాట్లాడుతుంది. ప్రజలు అభిమానించినంత కాలం తన అందానికి ఢోకా లేదని ఈ సుందరి అభిప్రాయం.

''అన్నా... అన్నా... ఏనుగుకు కొమ్ములుంటాయా ... '' అని అడుగుతుంది అమాయకంగా.

యిక ఒర్చుకోవడం నావల్ల కాలేదు. అమ్మను పిలిచాను.

'' ఏయ్ చిట్టీ! యిలారా, అన్నయ్యను చదువుకోనివ్వు!'' అంది.

''అమ్మా! నేనూ చదువుతా...'' అంది చిట్టి బుంగమూతి పెడ్తూ.

''చెపితే నీక్కాదు, మాట వినకుంటే వీపు విమానం మోత మోగుతుంది, అనవసరంగా కోపం తెప్పించకు!'' అంది అమ్మ కాస్తా గొంతు పెంచి.

యిక చిట్టికి కాస్తా భయం వేసినట్టుంది, ఏడుపుమొహంపెట్టి పప్పు ముద్ద లాగ కూర్చుండి పోయింది. యింతలో ఎక్కడ నుండి వచ్చాడో ఏమో నానిగాడు రయ్యిన వచ్చి చిట్టి తలమీద 'డిప్పకాయ' యిచ్చి పారిపోయాడు. యింకేముంది?? చిట్టి పెద్దగా ఏడుపు లంకించుకుంది. సరిగ్గా అప్పుడే నాన్న వచ్చాడు.

''ఏమిటమ్మా, ఎందుకేడుస్తున్నావు తల్లీ?'' అంటూ చిట్టిని ఎత్తుకుని ముద్దు పెట్టుకున్నాడు. చిట్టి వెక్కి వెక్కి ఏడుస్తూ గారాలు పోతోంది '' న్నయ్య ... అన్నయ్య ... నన్ను ... కొట్టాడు ... నాన్న!'' అంది. నాన్న చిట్టిని నేను ఏడిపించాననుకొని ''బుద్ధిలేదు నీకు, పెద్దవాడివి, చెల్లిని కొట్టడం తప్పుకాదూ!'' అని గద్దించాడు. నాన్న అట్టా అనేసరికి నాకు ఏడుపు తన్నుకు వచ్చినట్లయింది. ''నేను కొట్టలేదు నాన్నా... నానిగాడు...'' అని అసలు విషయం చెపుతుంటే ''యిక చాల్లే చాడీలు ! '' అన్నాడు కసురుకుంటూ. ఈ గొడవ విని అమ్మ వచ్చింది. ''వాడేం చేసాడు పాపం! అదే మరీ పెంకి పిల్ల అవుతుంది. వాడినస్సలు చదువుకోనివ్వడంలేదు'' అంది. అమ్మ మాటలను వినిపించుకోకుండా '' ఊరుకో ... చిట్టి తల్లీ ... ఊరుకో ... బంగారుతల్లీ ... '' అంటూ చిట్టిని ముద్దు చేయడం మొదలు పెట్టాడు నాన్న. చిట్టి ఏడుపు మాని కిలకిలా నవ్వుతోంది.

'నాన్న నా మాటలు ఎలాగూ నమ్మడం లేదు. కనీసం అమ్మ మాటలైనా వింటే బాగుండేది ' అనిపించింది.

నాకు గుర్తు లేదు గాని నేను కూడా వీళ్ళ వయస్సులో ఉన్నపుడు తెగ అల్లరి చేసేవాడినట. 'వీడొట్టి అల్లరి పిడుగు' అని అమ్మ ఎప్పుడూ అంటుంది. కాని యిప్పుడెంతో బుద్ధిగా ఉంటున్నాను. అయినా తిట్లు తప్పడం లేదు.

ఇంతకుముంధైతే నాన్న అప్పుడప్పుడు నన్ను బయటకు తీసుకెళ్ళేవాడు. కాదనకుండా అడిగినవన్నీ కొనిచ్చేవాడు. ఇప్పుడు అవన్నీ మరచిపోయాడు ... కాదు ... కాదు ... నన్ను మరిచిపోయాడు. నానిగాడిని, చిట్టిని మాత్రం బయటకు తీసుకువెళ్తాడు. ఎంత అల్లరి చేసినా వాళ్ళనేమీ అనడు, పైగా గారాభం చేస్తాడు. నావల్ల చిన్నతప్పు ఏదయినా జరిగితే మాత్రం తిట్లు తప్పవు. ఒక్కోసారి తన్నులు కూడా!

నాన్నతో, అమ్మతో ఎలా వుండాలో యిప్పుడిప్పుడే కొంచెం అర్థమవుతుంది. ఒక్క క్షణం ప్రేమగా మాట్లాడుతారు. ఇంకోక్షణం నిప్పులు కురిపిస్తారు. ఎప్పుడు ఎలా వుంటారో చెప్పడం కష్టం.

**నాన్నతో, అమ్మతో ఎలా వుండాలో యిప్పుడిప్పుడే కొంచెం అర్థమవుతుంది. ఒక్క క్షణం ప్రేమగా మాట్లాడుతారు. ఇంకోక్షణం నిప్పులు కురిపిస్తారు. ఎప్పుడు ఎలా వుంటారో చెప్పడం కష్టం. నిన్న మొన్నటి వరకు నన్ను 'బుజ్జీ' అని పిలిచేవాళ్ళు. యిప్పుడేమో పేరు పెట్టి పిలుస్తున్నారు.**

నిన్న మొన్నటి వరకు నన్ను 'బుజ్జీ' అని పిలిచేవాళ్ళు. యిప్పుడేమో పేరు పెట్టి పిలుస్తున్నారు.

'ఎందుకమ్మా!' అని అడిగితే –

'పెద్దవాడివవుతున్నావు కదా! నలుగురిలో అలా పిలవొద్దని రేపు నువ్వే అనొచ్చు. అందుకుని పేరు పెట్టి పిలవడం అలవాటు చేసుకుంటున్నాము' అంటుంది. ఇక నేనేం మాట్టాడగలను!

★★★

ఎంత గట్టిగా కళ్ళు మూసుకుని పడుకున్నా నిద్ర రావడంలేదు. అటూయిటూ పొర్లాడి అలసిపోయాను. గొంతు పొడిబారి మంచినీళ్ళు తాగుదామని నెమ్మదిగా వంట గదిలోకి కెళ్ళాను. మంచినీళ్ళు తాగింతర్వాతయినా మంచినిద్ర పడుతుందేమోనని ప్రయత్నం చేశాను. 'ఉహూ' .... లాభం లేకపోయింది.

ఎందుకో వెళ్ళి అమ్మను చూడాలనిపించింది. చప్పుడు చేయకుండా అవతలి గదిలోకి వెళ్ళి అమ్మ పక్కన నిలుచున్నాను. నాన్న మంచి నిద్రలో వున్నాడు. మసక వెలుతురులో సైతం అమ్మ ముఖం తేటగా కనిపిస్తోంది. నెమ్మదిగా ముందుకు వంగి అమ్మ బుగ్గమీద చప్పున ముద్దు పెట్టుకున్నాను. అమ్మ వెచ్చని ఊపిరులు నా ముఖం మీద పడ్డాయి. నాకు పరిచయమున్న శ్వాసే అది. ఆ శ్వాసలోనే కదా – నేను ప్రాణం పోసుకున్నది! ఏమైందో తెలియదుగాని చిత్రమైన అనుభూతి లోకి చిత్రంగా కూరుకుపోయాను. వెంటనే నా గదిలోకి వచ్చేసాను. తృప్తిగా ఆ రాత్రి నిద్రపోయాను.

★★★

ఉన్నట్టుండి నానిగాడికి జ్వరం పట్టుకుంది. నాలుగు రోజులైనా తగ్గకపోయేసరికి ఆసుపత్రిలో చేర్పించాల్సి వచ్చింది. అమ్మ కన్నీళ్ళకు అడ్డు కట్ట వేయడం నాన్నవల్ల కూడా కాలేదు. చిట్టిని పట్టుకుని బిక్కమొహం వేసుకుని ఒక పక్కన నిలబడ్డాను. అనుక్షణం అమ్మానాన్నా యిద్దరూ నానిగాడిని కనిపెట్టుకుని ఉంటున్నారు.

అప్పుడెప్పుడో చిన్నపుడు నాక్కూడా వీడిలాగే జబ్బు చేసి మంచాన పడ్డాను. తడిగుడ్డతో అమ్మ నా ఒళ్ళంతా తుడిచేది. సమయానికి మందులు మింగించేది. పాలు తాగనని పేచీ పెడితే ప్రేమగా బుజ్జగించేది. రాత్రిళ్ళు నిద్ర రావడం లేదని ఏడిస్తే తన ఒడిలో పడుకోబెట్టుకుని లాలించేది. 'యిప్పుడిక నానిగాడి వంతు' అనుకున్నాను. మరో రెండు రోజులకు నానిగాడికి జ్వరం పూర్తిగా తగ్గిపోయింది. కాకపోతే కొంచెం నీరసంగా ఉన్నాడు. యింకో నాలుగు రోజుల పాటు వాడిని యింటి పట్టునే ఉంచాలనుకుంది. అయితే అయిదో రోజు కూడా వాడు బడికి ఎగనామం పెట్టాడు.

''పోనీలేరా నాని, యింకో రెండు రోజులు యింట్లోనే వుండు, సరేనా!'' అంది. అమ్మ. నానిగాడికి జ్వరం రావడం ఏమిటోగానీ అమ్మ దగ్గర వాడి ఆటలన్నీ సాగుతున్నాయి. ప్చ్ ... దేనికయినా

కాలం కలసిరావాలి.

★★★

'ప్రైవేటు' చెప్పించుకుని యింటికి వచ్చేసరికి తలుపుకి తాళం వేసివుంది. వేసిన తాళం చూసిం తర్వాతగానీ అసలు విషయం గుర్తుకు రాలేదు. 'నానిగాడికి జ్వరం తగ్గితే గుడిలో దేవుడి పేర అర్చన చేయిస్తానని అమ్మ మొక్కుకుం దట'. ఆ మొక్కు తీర్చుకోడానికి ఈవేళ అంతా కలసి గుడికి వెళ్ళాలి పొద్దుటే చెప్పింది. నన్ను కూడా 'ప్రైవేటు' మాను కుని యింటికి రమ్మంది కూడానూ! యిన్నాళ్ళకు అందరం కలసి బయటకు వెళ్ళే అవకాశం వచ్చిందని ఎంత సంబర పడ్డాను... ప్చ్ .... తీరా పొద్దు పోయాక అంతా మరిచిపోయాను. నాకోసం చాలాసేపు ఎదురుచూసి ఉంటారు. ''ఛ... '' అంటూ నా మతిమరుపుకు నన్నే తిట్టుకున్నాను. మనస్సంతా ఎంతో వెలితిగా తయారయ్యింది.

పక్కింట్లో తాళం చెవి యిచ్చి వెళ్ళడం కొంతలో కొంత ఉపశమనం. అప్పటికే రాత్రి ఎనిమిదవుతుం డడంతో తాళం తీసుకుని యింట్లో చొరపడ్డాను. ఏ ఎడారిలోనో ఒంటరిగా ఒదిలేసి వచ్చినట్లనిపిం చిందో క్షణం పాటు. పుస్తకాలు మూలన పడేసి స్నానం చేసివచ్చాక వంటగదిలోకి వెళ్ళాను. నా కెంతో యిష్టమైన గుత్తి వంకాయ కూర ఘుమ ఘుమలాడుతోంది. కానీ ఎందుకో తినాలనిపించక బయటకు వచ్చేసాను. బయట చిన్నగా జల్లులు పడుతున్నాయి. 'గుడికి వెళ్ళిన వాళ్ళు యింకా రాకపోవడమేంటి?' అనుకుంటూ వీధి గుమ్మంలో అలాగే కూర్చుండిపోయాను. చూస్తుండగానే సన్నని చినుకులు కాస్తా పెద్ద వర్షంగా మారి పోయాయి. విసురుగా తోసుకు వచ్చిన గాలి వాటానికి వర్షపుజల్లులు నన్ను పూర్తిగా తడిపే సాయి. యిక లోపలికి వెళ్ళాలనిపించలేదు.

కాసిన్ని చినుకులు దోసిట్లోపట్టి నోట్లో పోసుకున్నాను. తియ్యగా వున్నాయి. మరి కాసిన్ని నీళ్లు నోట్లో పోసుకున్నాను. ముందున్నంత తీపి లేదనిపించింది. యింకొన్ని నీళ్ళు చప్పరించాను. చిత్రంగా ఈసారి, ఉత్త చప్పగా ఉన్నాయి. ఎందు కలా అనిపించిందో నాకేమీ అర్థం కాలేదు. 'పొద్దు న్నే బడిలో పంతులుగారి నడిగి తెలుసుకోవాలి' అనుకుని యింట్లోకి వెళ్ళాను. తడిసిముద్దయిన బట్టలు ఓ మూల ఆరేసి పొడి బట్టలు తొడుక్కు న్నాను. రాత్రి గడుస్తున్న కొద్ది నిద్ర ముంచుకు రావడం మొదలయ్యింది. మంచం మీద అడ్డంగా వాలిపోయాను. క్షణాల్లో గాఢంగా నిద్ర పట్టేసింది. ఎంతసేపలా నిద్రలో జోగానో తెలియదు గాని తలుపులు దబదబా బాదిన శబ్దం వినబడింది. గభాల్నలేచి తలుపులు తీసాను. అమ్మ నాన్నా వాళ్ళు వచ్చారు. 'గుడిలో దైవ దర్శనం అయినాక నానిగాడు సినిమాకు వెళ్దామని గొడవ చేసాడట. అందుకని అట్నుంచి అటే సినిమాకు వెళ్ళారట. అందుకే యింత రాత్రయ్యిందని' అమ్మ చెపుతుంటే నాకు లీలా మాత్రంగా వినబడుతోంది. బలవంతంగా నిద్రను ఆపుకోవడం యిక నావల్ల కాలేదు. ఎలా నడుచుకుంటూ వచ్చానో అలాగే వెళ్ళి మంచం మీద పడ్డాను.

★★★

చప్పున మెలకువ వచ్చింది. తూర్పు యింకా తెల్లవారలేదు. యిలా రాత్రిళ్ళు మెలకువ రావడం ఈమధ్య అలవాటుగా మారిపోయింది. బయట యింకా వర్షం పడుతూనే వుంది. ఆ వర్షాన్ని చూడగానే రాత్రి జరిగిన విషయం చప్పున గుర్తుకు వచ్చింది. నెమ్మదిగా అవతలి గదిలోకి వెళ్ళాను.

ఆమ్మో, ఆ కారు కింద పడితే యింకేమయినా ఉందా.... నిజంగానే చచ్చి వూరుకునేవాడిని, అలా కాకపోతే కనీసం కాలో, చెయ్యో విరిగేది. నిజంగా అలా జరిగితే అమ్మ అస్సలు తట్టుకోలేదు. అమ్మ సంగతి ఏమోగానే నేను మాత్రం తన ఒడిలో పసివాడినయ్యే వాడిని! పాలు తాగించేది, గోరుముద్దలు తినిపించేది, ఎంచక్కా రోజంతా నాతో కబుర్లు చెపుతూ నన్ను కంటికి రెప్పలా కాపాడుకునేది.

అమ్మ, నాన్న మధ్యలో నానిగాడు, చిట్టి 'ఈ లోకంతో మాకు పనిలేదు' అన్నట్లు గాఢ నిద్రలో మునిగివున్నారు. అమ్మ గుండెలకు అతుక్కుపోయి పడుకుని వుంది చిట్టి. నానిగాడేమో నాన్న మీద కాళ్ళు వేసి పడుకుని వున్నాడు. ఒక్క క్షణం నాకు చిట్టిమీద, నానిగాడి మీద ఎక్కడలేని అసూయ, ద్వేషం కలిగాయి. 'అసలాచోటు నాది, వీళ్ళిద్దరూ లేకపోతే అక్కడ నేను పడుకునే వాడిని కదా!' అనిపించింది. మళ్ళీ అంతలోనే 'పోనీలే! నిన్న మొన్నటిదాకా నేనక్కడే పడుకున్నాను కదా!' అనుకుని చప్పుడు చేయకుండా అక్కడ్నుంచి వచ్చేసాను.

నాన్న సంగతి సరే! కాని అమ్మ కూడా ... ఉహూ ... వీళ్ళంతా ఒక జట్టుగా కూడి నన్ను అవతలకు తోసేస్తున్నారా .... అమ్మో ఆ ఊహే భరించలేను.

★★★

సాయంకాలం, బడినుండి నీరసంగా కాళ్ళీడ్చు కుంటూ వస్తున్నాను. యింతలో హఠాత్తుగా కారొకటి రయ్యిన వచ్చి కీచు మంటూ నా వెనకాలే ఆగిం ది. నాకు, ఆ కారుకు ఒక అం గుళం తేడా, అంతే! చప్పున పక్కకు తప్పుకున్నాను. ''ఏ య్, నడిరోడ్డులో అడ్డంగా నడుస్తున్నావ్, బతకాలని లేదా??'' అంటూ అరుస్తు న్నాడు ఆ కారులో మనిషి. 'రక్షించావ్ దేవుడా!' అను కుంటూ వణుకుతున్న కాళ్ళ తో ఒక వారగా నడవడం మొదలు పెట్టాను. మనసు లో ఆలోచనలు మళ్ళీ ముసురుకున్నాయి. ఆమ్మో, ఆ కారు కింద పడితే యింకే మయినా ఉందా... నిజంగానే చచ్చి వూరుకునే వాడిని, అలా కాకపోతే కనీసం కాలో, చెయ్యో విరిగేది.' 'నిజంగా అలా జరిగితే అమ్మ అస్సలు తట్టుకోలేదు. నేను కోలు కునేదాక అమ్మ ఏడుస్తూనే ఉంటుంది. అమ్మ సంగతి ఏమోగానే నేను మాత్రం తన ఒడిలో పసివాడినయ్యే వాడిని! పాలు తాగించేది, గోరు ముద్దలు తినిపించేది, ఎంచక్కా రోజంతా నాతో కబుర్లు చెపుతూ నన్ను కంటికి రెప్పలా కాపాడుకునేది. 'ఛ... ఛ ... ఏమిటీ ... యింత స్వార్థంగా ఆలోచిస్తున్నాను. అమ్మను బాధపెట్టి నేను ఆనందంగా ఉండాలనుకోవడం, ఎంత దారు ణమో! 'అమ్మ ఎప్పుడూ నవ్వుతూ సంతోషంగా ఉండడమే నాక్కావల సింది' అనుకుంటూ రోడ్డు దాటాలని వడివడిగా అడుగులు వేసాను. అంతే!

★★★

కళ్ళు తెరిచేసరికి ఆసుపత్రిలో ఉన్నాను. కాళ్ళు చేతులకు కట్లు, కదల్లేక బాధగా మూలిగాను. ''రోడ్డు దాటాలనే ప్రయత్నంలో ఎదురుగా వచ్చే బస్సును గమనించలేదు.... అదృ ష్టం బాగుంది కాబట్టి సరిపోయింది... చిన్న దెబ్బ లతో బయట పడ్డాడు'' అని నాన్న ఎవరితోనో చెప్పడం అస్పష్టంగా వినిపిస్తోంది. పక్కనే అమ్మ శోకదేవతలా ఉంది. నేను తట్టుకోలేకపోయాను. బాధగా ''అమ్మా!'' అని పిలిచాను. కుండపోతగా వర్షిస్తున్న ఆ కళ్ళల్లో చిన్న వెలుగు వెలిగింది. ''ఎలా వుందిరా బుజ్జీ...'' అని ఆత్రంగా అడుగుతుంది. నన్ను తన గుండెలకు అదుముకుని నుదుటిమీద ముద్దు పెట్టుకుంది. నాన్న పరుగున వచ్చాడు. ఆయన కళ్ళలో సన్నని నీటిపొర కదలాడుతోంది. లాలనగా నా బుగ్గలు తడుముతున్నాడు. అమ్మ నా జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి ఆప్యాయంగా దువ్వు తోంది. తన ఉచ్ఛ్వాస నిశ్వాసాల మధ్య ఉక్కిరి బిక్కిరి అయిపోయాను. తన వెచ్చటి ఊపిరిలో నా ఉనికిని సైతం మరిచి పోతూ... ''అమ్మా ... నన్ను... వదిలి వెళ్ళకూ... గట్టిగా పట్టుకో... యింకా... గట్టిగా పట్టుకోమ్మా!'' అన్నాను.

★

